హుస్నాబాద్‌టౌన్: బిలీవర్స్‌చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

చేర్యాలలో క్రైస్తవులకు స్వీట్లు, కేకులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సిద్ధిరాములుగౌడ్

సిద్దిపేట టౌన్: మర్రీ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

నారాయణరావుపేట : లక్ష్మీదేవిపల్లిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్‌రావు

ఘనంగా క్రిస్మస్

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. క్రైస్తవులు వేకువజామున లేచి కొత్త బట్టలు ధరించి దగ్గరలో ఉన్న ఆయా చర్చిలకు పెద్దసంఖ్యలో తరలివెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. లోక రక్షకుడు ఏసు ప్రభువు అని ఆయన చూపిన మార్గం అందరికీ అనుసరణీయమన్నారు. ఈ సందర్భంగా ఆరాధన మహోత్సవాలు,భక్తి గీతాలను ఆలపించి ప్రభువును కొలిచారు. అనంతరం చర్చిల్లో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

-సిద్దిపేట జిల్లా నెట్ వర్క్, నమస్తే తెలంగాణ, డిసెంబర్ 25

గజ్వేల్‌లో కేక్ కట్‌చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

అక్కన్నపేట: మైసమ్మవాగుతండాలో క్రిస్మస్ కేక్‌కట్ చేస్తున్న క్రైస్తవులు

కొమురవెల్లిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు

మద్దూరు(ధూళిమిట్ట) : మర్మాములలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు

బెజ్జంకి: లక్ష్మీపూర్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, నాయకులు

కల్యాణోత్సవానికి అధికారుల నియామకం

చేర్యాల, డిసెంబర్ 25 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు దేవాదాయశాఖ కమిషనర్ ఇద్దరు ప్రత్యేక అధికారులను నియమించారు. ఈ నెల 29న మల్లన్న క్షేత్రంలో జరిగే కల్యాణోత్సవానికి ప్రత్యేకాధికారులుగా రివిజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, కీసరగుట్ట అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డిలను ఫెస్టివల్ అధికారులుగా నియమించారు. స్వామి వారి కల్యాణోత్సవంతో పాటు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులను ఆహ్వానించడం ఇతర పనులను ఫెస్టివల్ అధికారులు నిర్వహించనున్నారు. నాలుగేండ్లుగా మల్లన్న ఆలయ ఈవోగా విధులు నిర్వహించిన ఏ.బాలాజీ ఇటీవల సెలవుపై వెళ్లిపోయారు. ఉన్నతాధికారులు సూచనల మేరకు ఈవో బాలాజీ తిరిగి విధుల్లో చేరారు. ఈ నెల 31న ఆలయ ఈవో బాలాజీ రిటైర్ కానుండడంతో జనవరి ఒకటి నుంచి మల్లన్న ఆలయ ఈవోగా ఎవరు పని చేస్తారోననే విషయం స్థానికంగా చర్చానీయంగా మారింది. ఇప్పటికే మల్లన్న ఆలయ రెగ్యులర్ ఈవోగా టంకశాల వెంకటేశ్ కొనసాగుతూ మల్లన్న ఆలయంలో వేతనం తీసుకుంటూ, హైదరాబాద్ దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్‌గా ఇన్‌చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు. అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావాలంటే దేవాదాయశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ ఈవోను నియమించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేత

తొగుట, డిసెంబర్ 25 : ఆపదలో ఉన్న వారికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అండగా నిలుస్తున్నారని బీఆర్ఎస్ తొగుట మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి అన్నారు. బుధవారం వెంకట్రావు పేటకు చెందిన బెజ్జమైన పోచయ్యకు రూ.2 లక్షల ఎల్వోసీ చెక్కును, జంగపల్లి ఆంజనేయులు, నాగులపల్లి శిరీశ్, పులిగారి సుగుణలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో రాజేశ్, స్వామి గౌడ్, మోహన్ రెడ్డి, బాలేశ్, లక్ష్మి నర్సయ్య గౌడ్, పరుశరాములు, రాములు, ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావు పేటలో ఎల్వోసీ చెక్కును అందజేస్తున్న జీడిపల్లి రాంరెడ్డి

గంజాయి రవాణా చేస్తున్న నలుగురి అరెస్టు

చేర్యాల, డిసెంబర్ 25 : హైదరాబాద్ నగరంలోని ధూల్‌పేట ప్రాంతం నుంచి చేర్యాల ఏరియాకు గంజాయి రవాణా చేయడంతో పాటు దానిని సేవిస్తూ ఇతరులకు విక్రయిస్తున్న నలుగురు యువకులతో కూడిన గ్యాంగ్‌ను చేర్యాల పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్‌కు పంపించారు. బుధవారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీను ఎస్సై నీరేశ్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చేర్యాల పట్టణం పెద్దమ్మగడ్డకు చెందిన రాసూరి నవీన్, మండలంలోని చుంచనకోటకు చెందిన యశ బోయిన కర్ణాకర్, పొన్నబోయిన పవన్, చెట్కూరి శ్రవణ్‌ను హైదరాబాద్ నగరంలోని వైన్ షాపులు, బార్స్ వద్ద వివిధ కార, చుడువా తదితర తినుబండరాలను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో నలుగురు యువకులు ధూల్‌పేట వద్ద గంజాయి కొనుగోలు చేసి చేర్యాలకు వచ్చి పలువురి విక్రయించడంతో పాటు సేవిస్తున్నారని సమాచారంమేరకు చేర్యాల ఎస్సై పట్టణ శివారులో అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. 50 గ్రాముల గంజాయితో పాటు ఖరీదైన నాలుగు మొబైల్ ఫోన్లు, ట్రాలీ ఆటోను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు.

పోలీసులు పట్టుకున్న గంజాయి రవాణా చేస్తున్న గ్యాంగ్

ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనుల్లో కార్మికుడి మృతి

బెజ్జంకి, డిసెంబర్ 25 : మండలంలోని తిమ్మాయ్యపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనుల్లో చిమ్నీపై నుంచి నిర్మాణ కార్మికుడు పడి మృతి చెందినట్లు ఏఎస్సై శంకర్‌రావు తెలిపారు. వివరాల ప్రకారం. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కేరీ జిల్లాలోని మియాన్పూర్ గ్రామానికి చెందిన రాజు హల్దార్(21) నిర్మాణ కార్మికుడు. నెలన్నర కిందట నిర్మాణ పనుల కోసం వచ్చాడు. మంగళవారం ఫ్యాక్టరీ నిర్మాణంలో భాగంగా చిమ్నీ నిర్మాణ పనులు చేపడుతుండగా, సేఫ్టీ బెల్ట్ ఉడిపోవడంతో కిందపడటంతో సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించగా, మృతి చెందినట్లు ఏఎస్సై వివరించారు. మృతుడి బంధువు బిట్టో విశ్వాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి

సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 25 : అంకిత భావంతో విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సిద్దిపేట ఏసీపీ మధు సూచించారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా ఏసీపీ మధు సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. సీఐ విద్యాసాగర్, ఎస్సైలు తిరుపతి, చంద్రయ్య, కానిస్టేబుళ్లు తిరుపతిరెడ్డి, అశోక్ ఉన్నారు.

పలువురికి ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శ

సిద్దిపేట : కానిస్టేబుల్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

నంగునూరు, డిసెంబర్ 25 : మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం పలువురు మృతుల కుటుంబాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించారు. ఈ మేరకు మండల పరిధిలోని పాలమాకుల గ్రామానికి చెందిన ఎల్లంకి మాధవరెడ్డి భార్య సులోచన ఇటీవల మృతి చెందగా, కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు మహేశ్ తండ్రి కిష్టయ్య, శేఖర్ తండ్రి యాదగిరి ఇటీవల మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సిద్దన్నపేట మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు చత్రారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పరామర్శించారు. అనంతరం అంక్షాపూర్ మాజీ సర్పంచ్ బొంగోని శ్రీనివాస్ తండ్రి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను, తిమ్మాయిపల్లి గ్రామ అధ్యక్షుడు స్వామి తండ్రి మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను హరీశ్‌రావు పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లింగంగౌడ్, నాయకులు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, కోల రమేశ్ ఉన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట, డిసెంబర్ 25 : సిద్దిపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే హరీశ్‌రావు పలువురి కుటంబాలను పరమర్శించారు. పట్టణంలో పటేల్ పూరలో 5వ, వార్డు కౌన్సిలర్ వినోద్ గౌడ్ చిన్నమ్మ ఇటీవల మృతిచెందగా, వారి కుటుంబాన్ని, గణేశ్ నగర్‌లోని ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మృతి చెందగా, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యార్థినిని అభినందించిన మాజీ మంత్రి

విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకరావాలని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే హరీశ్‌రావును విద్యార్థి సౌమ్య కలిశారు. ఈసందర్భంగా విద్యార్థినిని అభినందించారు. జక్కపూర్‌లోని జిల్లా పరిషత్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న ఈర్ల సౌమ్య ఇటీవల రాష్ట్ర స్థాయిలో తెలంగాణ మాథ్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో 60 మార్కులకు 58 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది.

దుకాణాలను ప్రారంభించిన హరీశ్‌రావు

సిద్దిపేట పట్టణంలో నూతన దుకాణాలను ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రారంభించారు. పట్టణంలోని వేములవాడ కామన్ వద్ద ఫ్రెండ్స్ ఫ్లెక్సీ షాప్, హౌసింగ్ బోర్డు కాలనీలో హోటల్ సుప్రభ జైల్ మండి హోటల్స్‌ను ప్రారంభించారు. అంతకు ముందు సిద్దిపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్వీ నాయకుడు రాజు వివాహం జరుగగా నివాసానికి వెళ్లి నూతన వధువరులను ఆశీర్వదించారు.

ఎల్‌వోసీ అందజేత

కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ దవాఖానలో వైద్య సేవలు అస్తవ్యస్తంగా తయరై ప్రభుత్వ దవాఖానల సేవలు నిర్వీర్యమయ్యాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులు, రూ. 2 లక్షల ఎల్‌వోసీని అందజేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో బుధవారం 143 మందికి రూ. 31.67 లక్షల చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఎన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన కేమ్మసారం లక్ష్మి నిమ్స్‌లో రూ. 2 లక్షల ఎల్‌వోసీని అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుడికి కుటుంబానికి..

సిద్దిపేట నియోజకవర్గంలోని ఆటో కార్మికుల కుటుంబానికి ఆటో కో-ఆపరేట్ సొసైటి అండగా నిలుస్తున్నదని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. క్యాంప్ కార్యాలయంలో నంగునూర్ మండల కేంద్రానికి చెందిన మోతె రాజు మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులకు ఆటో క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. ఇటీవల నంగునూర్ మండల కేంద్రంకి చెందిన మోతె రాజు మృతి చెందగా, రూ.2 లక్షలు ఇన్సురెన్స్ సొసైటీ ద్వారా మంజూరు చేశామన్నారు. కార్మికుల కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

చిన్నకోడూర్, డిసెంబర్ 25 : చిన్నకోడూరు మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్ సోదరుడి కుమారుడి వివాహం కాగా, నూతన వధూవరులను మాజీమంత్రి హరీశ్‌రావు ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కూరమాణిక్య రెడ్డి, వైస్ ఎంపీపీ పాపయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కాముని శ్రీనివాస్, అల్లిపూర్ సొసైటి చైర్మన్ సదానందం గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఉమేశ్ చంద్ర, బీఆర్ఎస్ నాయకుడు అబ్బిరెడ్డి, కుంటయ్య, రవీందర్ రెడ్డి, ఎల్లయ్య, లింగం ఉన్నారు.

లక్ష్మీదేవిపల్లిలో క్రిస్మస్ వేడుకల్లో ..

నారాయణరావుపేట, డిసెంబర్ 25 : మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ మేరకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగను అధికారికంగా నిర్వహించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్రిస్టియన్ సోదరులకు ఎన్నో కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నంగునూరు : పాలమాకులలో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న హరీశ్‌రావు

సిద్దిపేట : మెతె రాజు కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

అప్పుల బాధతో ఒకరి మృతి

బెజ్జంకి, డిసెంబర్ 25: మండల కేంద్రానికి రావుల జానర్దన్ (30) అప్పుల బాధతో మృతి చెందినట్లు ఏఎస్సై శంకర్‌రావు తెలిపారు. జానార్దన్ నూతన ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పు ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురై మంగళవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించిగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.. మృతుడి భార్య బుధవారం ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

హైనా దాడిలో గొర్రెలు మృతి

చిన్నకోడూర్, డిసెంబర్ 25 : హైనా దాడిలో గొర్రెలు మృతి చెందిన సంఘటన చిన్నకోడూరు మండలం కమ్మర్లపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. బాధితుడు జక్కుల మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గొర్రెలను రోజువారి మాదిరిగానే మంగళవారం రాత్రి షెడ్డులో వదిలి వెళ్లాడు. ఉదయం వచ్చి చూసే వరకు గొర్రె లు మృతి చెంది ఉన్నాయని, 10 గొర్రెలకు తీవ్రగాయాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశాడు. సుమారు రూ. 40 వేల న ష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

మంత్రి పీఆర్‌వో పేరిట బెదిరింపులు

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 25 : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పీఆర్‌వోను అని వైద్యుడిని బెదిరించిన ఘటన సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ వాసుదేవరావు వివరాల ప్రకారం.. సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రసాద్‌గౌడ్ వెల్‌నెస్ సెంటర్లో వైద్యుడిగా పనిచేస్తున్నాడు. కొన్ని రోజులుగా సిద్దిపేటకు చెందిన పాతర్ల మహేశ్ అనే వ్యక్తి తాను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పీఆర్‌వోను అని చెబుతూ.. ప్రసాద్‌గౌడ్‌కు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడన్నారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

బాలుడి అదృశ్యం

తేజ కుమార్

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 25 : బాలుడు అదృశ్యమైన సంఘటన సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చొటుచేసుకుంది. సీఐ వాసుదేవరావు వివరాల ప్రకారం.. పట్టణంలోని లెక్చరర్స్ కాలనీకి చెందిన అల్లేపు తేజకుమార్ (11) ఈ నెల 29న సాయంత్రం తోటి స్నేహితులతో ఆడుకుంటానని ఇంటి నుంచి వెళ్లాడు. రెండు రోజులుగా తేజకుమార్ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. బాలుడి తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఆర్థిక సాయం

కొమురవెల్లి, డిసెంబర్ 25 : కొమురవెల్లి మండలంలోని గౌరాయపల్లికి చెందిన పేదింటి అమ్మాయి బండి శ్రీలత మానసిక దివ్యాంగురాలి వివాహం బుధవారం స్వగ్రామంలో జరిగింది. బీఆర్ఎస్ నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి వివాహానికి హాజరై వధువుకు పుస్తె మట్టెలతో పాటు రూ. 5 వేలు అందజేశారు. ఆయన వెంట నాయకులు ఏర్పుల మహేశ్, చల్లా నర్సింహ్మారెడ్డి, వెంకట్, రజనీకాంత్, బాష జానీ, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, డిసెంబర్ 25: ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని నాగారం రోడ్డులో వెంకటేశ్వర దవాఖాన అండ్ క్రిటికల్ కేర్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రిని యాజమాన్యం సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, నాయకులు ఉన్నారు.

పరామర్శ..

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబర్ 25 : గజ్వేల్ మండల మాజీ ఎంపీపీ దాసరి అమరావతి శ్యామ్ మనోహర్ అత్త దాసరి పోచమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మిరుదొడ్డి లో..

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), డిసెంబర్ 25 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామాని చెందిన సిరిగాధ వికాస్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బుధవారం బాధితుడిని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పరామర్శించి ఓదార్చారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్, నాయకులు కిషన్, రాకేశ్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ కేటాయింపుపై హర్షం

అక్కన్నపేట, డిసెంబర్ 25 : మండలానికి కొత్తగా అంబులెన్స్ కేటాయింపుపై అక్కన్నపేట మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఆపద సమయంలో 108 వాహనాన్ని వాడుకోవాలని సూచించారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెలో మాట్లాడుతున్న సాయిరెడ్డి

సిద్దిపేట కలెక్టరేట్, డిసెంబర్ 25 : సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని టీపీయూఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సాయిరెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి నరేందర్ డిమాండ్ చేశారు. బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు, 16 రోజులుగా సమ్మె చేస్తున్న ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీపీయూఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సాయిరెడ్డి, టీపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి నరేందర్ మాట్లాడారు. విద్యారంగంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్షా ఉద్యోగులు, ట్రైబల్ వెల్ఫేర్ సమస్యలు పరిష్కరించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రెండు వాహనాలు దగ్ధం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), డిసెంబర్ 25 : ప్రైవేట్ పాఠశాలకు చెందిన రెండు వాహనాలు దగ్ధమయ్యాయి. ఈ సంఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని వీరెడ్డిపల్లిలో మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రవి గోల్కొండ స్కూల్‌ను స్థాపించాడు. ఇదే క్రమంలో మంగళవారం సాయంత్రం 4 గంటలు దాటగానే స్కూల్‌లోని పిల్లలను ఆయా గ్రామాల్లో రెండు వాహనాల్లో తీసుకెళ్లి వదిలి పెట్టి ఇంటి సమీపంలో వాహనాలు నిలిపారు. అర్ధరాత్రి రవి ఇంటి పక్కన గల వ్యక్తి లేచ్చాడు. అప్పటికే రెండు వాహనాలు మంటల్లో కాలుతున్నాయి. వెంటనే రవికి తెలిపి మంటలను ఆర్పడానికి ప్రయత్నించడంతో అప్పటికే వాహనాలు పూర్తిగా కాలి పోయాయి. భూంపల్లి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎంపీటీసీ బాల మల్లేశంగౌడ్, గ్రామస్తులు కోరారు.